క్లుప్తంగా

ఇఫ్తార్ విందులో పేర్ని కిట్టు



మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) శనివారం స్థానిక రాజుపేట కొత్త మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రంజాన్ ఉపవాసదీక్ష అనంతరం మసీదులోని ముస్లింలు నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పేర్ని కిట్టుతో పాటు బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు కుమారుడు రామ్‌చరణ్, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం నాయకులు నజాఫ్‌అలీ, షేక్ ఇక్బాలీ, మొహమ్మద్‌సాహెబ్, బాషు, యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మచిలీపట్నంటౌన్: నగరంలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఈఈ ఎం.భాస్కరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఈడేపల్లి, నిజాంపేట, బలరామునిపేట, జిల్లా కోర్టు వెనుక ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఇనుగుదురుపేట, వర్రెగూడెం, నూరుద్దీన్‌పేట, రాజుపేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతందన్నారు.

నేడు ప్రజా దీవెన

గూడూరు: మండలంలోని పోలవరం గ్రామంలో ఆదివారం ప్రజా దీవెన యాత్ర నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ గూడూరు మండల అధ్యక్షుడు పర్లం పెదబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ పెడన నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము), జెడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారికలు ఉదయం 9 గంటల నుంచి గ్రామంలో గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. వైఎస్సార్ సీపీ కుటుంబ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఊపందుకున్న ఉపాధి హామీ పనులు

కృత్తివెన్ను: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్నట్లు ఏపీవో హర్షవర్ధన్ శనివారం తెలిపారు. ఈ వేసవి సీజన్‌లో లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేయనున్నామన్నారు. ప్రస్తుతం తాగునీటి నిల్వలు పెంపొందించేలా తాగునీటి చెరువుల్లో పూడిక, పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టామన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఉదయం 10 గంటల లోపు ఉపాధి పనులు నిలిపివేయాలని, పని ప్రదేశంలో తాగునీరు, విశ్రాంతి తీసుకునేలా నీడ, ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. శనివారం మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలలో 35 పనుల్లో 2,115 మంది ఉపాధి కూలీలు వారికి నిర్దేశించిన పనుల్లో పాల్గొన్నట్లు తెలిపారు.

ఇంటికే పరిమితమైనవారికి పింఛన్ల పంపిణీ

పెడన: వైఎస్సార్ పింఛను కానుక శనివారం మంచంపైన ఉండే వారికి, కాళ్లు లేని దివ్యాంగులకు ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. పెడన అర్బన్‌లో ఇప్పటి వరకు 4,550 మంది పింఛనుదారులుండగా 4,485 మందికి అందజేశారు. రూ. 1,36,78,000లకు గాను రూ.1,34,79,000లను అందజేశారు. పెడన రూరల్‌లో 5,796 మందికిగాను 5,682 మందికి రూ.1,67,97,000 ఇవ్వాల్సి ఉండగా రూ.165,63,000 ఇచ్చారు. గూడూరులో 8,502 మందికి గాను 8,324 మందికి ఇచ్చారు. రూ.2,51,43,000లకు గాను రూ.2,47,57,500 అందజేశారు. బంటుమిల్లిలో 6,962 మందికి గాను 6,807 మందికి రూ.2,03,99,500లకు గాను రూ.2,00,59, 500 ఇచ్చారు. కృత్తివెన్ను మండలంలో 7,179 మందికి 6,998 మందికి రూ.2,10, 83,000లకు గాను రూ.2,06,63, 500 లను అందజేశారు.

జాతరలో ఉత్సాహంగా పోలీసులు



కోడూరు: ఓ వైపు ఎన్నికల విధులు..మరోక వైపు శాంతిభద్రతపై ప్రత్యేక దృష్టి పెడుతూ విధి నిర్వాహణలో క్షణం తీరిక లేకుండా బీజీబీజీగా ఉండే పోలీసులు ప్రజలతో కలిసి తీన్‌మార్ డ్యాన్సులు వేస్తూ సందడి చేశారు. శనివారం కోడూరు గంగాభవానీ అమ్మవారి జాతరోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని పోలీసులు తొలిపూజలు చేశారు. డప్పు వాయిద్యాలకు అనుగుణంగా డ్యాన్సులు చేస్తూ సరదాగా గడిపారు. అవనిగడ్డ సీఐ వెంకటత్రినాథ్, కోడూరు ఎస్ఐ శిరీష సిబ్బందితో కలిసి డ్యాన్సులు చేశారు. పలువురు పోలీసులు వీరతాడు, ఖడ్గంతో చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఒకరిపై ఒకరు గాలాంలు చల్లుకున్నారు. స్టేషన్‌లో కూడా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి, సహపంక్తి భోజనాలు చేశారు.

పథకాల అమలు సీఎం జగన్‌కే సాధ్యం

- ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు
- ప్రజాదీవెనలో ఎమ్మెల్యే అభ్యర్థి రాము, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక



ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావుతో కలిసి కరపత్రాలు అందజేసి ఓట్లు అభ్యర్థిస్తున్న ఉప్పాల హారికరాము

బంటుమిల్లి: పాదయాత్ర ద్వారా పేదల కష్ట శుఖాలు తెలుసుకున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోగానే వారి సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేశారని మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టరు సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని పెందుర్రు గ్రామంలో నిర్వహించిన ప్రజాదీవెన కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాముతో కలసి ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాము, నేను నిజాయితీగా సేవలు చేసే కుటుంబాల నుంచి మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి మా ఇద్దరిని గెలిపించాలని డాక్టరు చంద్రశేఖరరావు కోరారు. చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అందరిలో కలివిడిగా తిరుగుతూ తనదైన శైలిలో నవ్వుతూ పలకరిస్తూ చేతులు జోడించి అన్నా ఈ సారి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి రామును గెలిపించాలని, తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుని సంక్షేమ ఫలాలు ఇంటికి తెచ్చుకోవాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాము మాట్లాడుతూ పెందుర్రు గ్రామానికి తాగునీటి పరిష్కారానికి రూ.10 లక్షలు, శ్మశానంలో షెడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశామన్నారు. పనులకు వర్క్ ఆర్డర్ కూడా ఇచ్చామని, అయితే ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందన్నారు. బాధ్యతలు తీసుకోగానే గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోవచ్చని రాము పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనతోపాటు పార్లమెంటు సభ్యుడిగా డాక్టరు సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయీబ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకుని ఆర్థికంగా ఆదుకుని అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని ఏపీ నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.పుల్లయ్య అన్నారు. రాము, హారికలతో కలసి గ్రామంలో పర్యటించారు. ఎంపీపీ వి.చినబాబు, జెడ్పీటీసీ ఎం.వెంకటరమణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టి.శ్రీనివాసరావు, ఆర్టీసీ కృష్ణా రీజియన్ చైర్మన్ పి.మహేష్, ఏఎంసీ వైస్‌చైర్మన్ పి.బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్లు జి.శేషగిరి, సర్పంచ్‌లు బి.చంద్రశేఖర్, పీ సతీష్, ఎంపీటీసీలు మాదాసు లక్ష్మీశకుంతల, పీ వీరబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మహేష్, నాయకులు మారుబోయిన నాని, పట్టపు బుజ్జి, మాదాసు వెంకటేశ్వరరావు, చిటికినేని మాణిక్యం, చిటికినేని భాస్కరరావు, పి. నాగేశ్వరరావు, ఎం.రాజబాబు, సీహెచ్.రాధకృష్ణ, బి.గాంధీ, ఎం.నాంచారమ్మ, కె.మహంతి, పి.పుష్ప, జి.ప్రసన్నకుమారి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎంగా జగనన్ననే కోరుకుంటున్న ప్రజలు

పేర్ని కిట్టు



వృద్ధురాలితో మాట్లాడుతున్న పేర్ని కిట్టు, ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు తనయుడు రామ్‌చరణ్

మచిలీపట్నంటౌన్: ప్రజలంతా మరో మారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 48 డివిజన్‌లో శనివారం వైఎస్సార్ సీపీ బందరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు తనయుడు రామ్‌చరణ్, ఆ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ సింగంశెట్టి గోపీవిశ్వచంద్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అడుగడుగునా మహిళలు వీరికి విజయతిలకం దిద్ది మంగళహారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి మహిళలను, వృద్ధులను పేర్ని కిట్టు ఆప్యాయంగా పలుకరిస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఎన్నుకుంటామని పలువురు మహిళలు వీరి దృష్టికి తీసుకువచ్చారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో జరగని విధంగా మనరాష్ట్రంలో సీఎం జగన్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున అమలైందన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని కుతంత్రాలు చేసినా ప్రజాస్పందన లేక వారి కార్యక్రమాలు వెలవెలబోతున్నాయన్నారు. ఓటమి కళ్లముందు కనపడుతుంటే తట్టుకోలేని టీడీపీ నాయకులు వాస్తవ విరుద్ధ ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మచిలీపట్నంలో పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు వేగంగా జరగటమే కాకుండా మెడికల్ కళాశాల ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు అనుమకొండ రామకృష్ణ, బడే భానుతేజ, కారుమూరి భాస్కర్, పాల సాయి, గౌర శ్రీహరి తదితరులు ఉన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఆత్మీయ సమావేశం



వేకనూరులో ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే సింహాద్రి

వేకనూరు(అవనిగడ్డ): మండల పరిధిలోని వేకనూరులో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు శుక్రవారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, గ్రామస్థులు ఈ సమావేశంలో పాల్గొనగా, వారిని డాక్టర్ చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే సింహాద్రి ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన తండ్రి సింహాద్రి సత్యనారాయరణరావు రాజకీయాల్లో ఎంత పేరు తెచ్చుకున్నారో తాను అంతే పేరు తెచ్చుకుంటానన్నారు. ఈ ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంట్‌కు తనను, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల్లో గెలుపొందిన నాటి నుంచి నేటి వరకూ నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూశామన్నారు. గతంలో ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేసేవారని గుర్తు చేశారు. 22ఎ నిషేధిత భూముల సమస్య పరిష్కారం, అవనిగడ్డలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు, అవనిగడ్డ-కోడూరు రహదారి సమస్య పరిష్కారం వంటి పనులు పూర్తి చేశామన్నారు. మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళతానని చెప్పారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ యువ నేతలు సింహాద్రి వికాస్, సింహాద్రి రామ్‌చరణ్, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, గుడివాక శివరామ్, గ్రామ కన్వీనర్ తుంగల వేణుగోపాలరావు, ఎంపీటీసీ వర్రే నరేష్, తుంగలవారిపాలెం సర్పంచ్ తుంగల వాసుదేవరరావుతో పాటు పలువురుపార్టీ నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరోత్సవాలు ప్రారంభం



దేవాలయం వద్ద భక్తుల కోలాహలం

- ఊరేగింపుగా అమ్మవారిని స్టేషన్‌కు తీసుకువెళ్లిన పోలీసులు
- స్టేషన్‌లో తొలి పూజలు చేసిన సీఐ, ఎస్ఐ, సిబ్బంది

కోడూరు: వేదపండితుల మంత్రోచ్ఛరణలు.. డప్పు వాయిద్యాలు.. భజాబజంత్రీల మేళతాళాలు.. బాణాసంచా వెలుగులు.. యువకుల విన్యాసాలు..తీన్మార్ డ్యాన్స్‌ల నడుమ కోడూరు గంగాభవానీ అమ్మవారి జాతరోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. కోడూరు పోలీసులు అమ్మవారికి తొలిపూజలు చేసి జాతరకు శ్రీకారం చుట్టారు. అమ్మవారి పుట్టింటివారైన కంచర్లపల్లి వంశీయులు ఉదయం పసుపు, కుంకుమ, చీరలు, పూలదండలు, గాజులను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. అలంకరించిన ప్రభను దేవాలయం చుట్టూ తిప్పి, సారెను పండితులకుఅందించారు. ప్రధానార్చకుడు కొమ్మూరి శ్రీనివాసశర్మ మంత్రోచ్ఛరణల నడుమ చిన్నఅమ్మవారికి పోలీసులు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12.30గంటలకు అమ్మవారిని ఆలయం నుంచి బయటకు తీసి, ఆలయం చుట్టూ మూడు ప్రదక్షణలు చేయించారు. అలంకరించిన వాహనంపై అమ్మవారిని ఉంచగా, ఎస్ఐ శిరీష వాహనాన్ని నడుపుతూ అమ్మవారిని స్టేషన్‌కు తీసుకువెళ్లారు.

పోలీస్‌స్టేషన్‌లో అమ్మవారికి తొలి పూజలు..

గంగాభవానీ చిన్నఅమ్మవారిని పోలీసులు స్టేషన్‌కు తీసుకువెళ్లి తొలిపూజలు చేశారు. అవనిగడ్డ సీఐ వెంకటత్రినాథ్ దంపతులు, ఎస్ఐ శిరీష, సిబ్బంది తమ కుటుంబసభ్యులతో కలిసి స్టేషన్‌లో పూజలు నిర్వహించారు. అవనిగడ్డ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించే సిబ్బంది ఈ పూజల్లో పాల్గొని భక్తిభావం చాటుకున్నారు. బదిలీపై వెళ్లిన పోలీసులు కూడా జాతరలో పాల్గొన్నారు.

బారులు తీరిన మహిళలు..

గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వివిధ సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. అమ్మవారి వాహనం ముందు ధర్మకర్త కోట యుగంధరరావు దంపతులు పూజలు చేసి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. యువకులు వీరతాడు, ఖడ్గం, కర్రలతో చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గంగా భవానీ అమ్మవారి మూలమూర్తికి చేసిన అలంకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ నెల 9,10 తేదీల్లో అమ్మవారి ప్రధాన గుడిజాతరను నిర్వహించనున్నట్లు ధర్మకర్త యుగంధరరావు తెలిపారు.

20 మంది వలంటీర్ల రాజీనామా



గూడూరు: మండలంలోని తరకటూరు గ్రామ సచివాలయం పరిధిలో సేవలందిస్తున్న 20 మంది వలంటీర్లు శనివారం మూకమ్మడిగా సచివాలయ కార్యదర్శి హరికృష్ణకు రాజీనామాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలు అయినప్పటికీ జగనన్న మీద అభిమానంతో, జగన్ అన్న చేసే మంచి పనిలో మా వంతుగా సేవ చేస్తూ ప్రజలకు మంచి చేయటంలో భాగస్వామ్యం అవ్వాలని వలంటీర్లుగా పనిచేస్తున్నామన్నారు. అలాంటిది జగన్ అన్న చేసే మంచి పనులు, సేవలు ప్రజలకు చెప్పొద్దు అంటే సహించేది లేదన్నారు. అవ్వ తాతలు ఇబ్బంది పడకూడదని వలంటీర్ల ద్వారా అందజేస్తున్న ఇంటింటి పెన్షన్ కార్యక్రమాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు అడ్డుపడడం బాధ కలిగించిందన్నారు. అందుకే తామంతా ముకుమ్మడిగా రాజీనామా సమర్పించి జగనన్నకు స్టార్ క్యాంపైనర్లుగా పనిచేయాలని నిర్ణయించుకున్నామని వెల్లడించారు. జగన్ అన్న చేసిన మంచిని, ప్రవేశపెట్టిన పథకాలను మా వంతు బాధ్యతగా ప్రజల అందరికి చేరవేస్తామని స్పష్టం చేశారు.

పద్యనాటకాన్ని భావితరాలకు అందించాలి



మచిలీపట్నంటౌన్: భావితరాలకు పద్యనాటకాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఈడేపల్లిలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కళావేదికలో శ్రీ దుర్గామల్లేశ్వరి కళాపీఠం ఆధ్వర్యంలో శనివారం పద్యనాటక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ తెలుగు పద్యనాటకానికి ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. అందువల్ల భావితరాలకు పద్యనాటకంపై మక్కువ కలిగించేందుకు మరిన్ని ప్రదర్శనలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కేఎస్ఆర్ మూర్తి, కళాపీఠం అధ్యక్షుడు చలమలశెట్టి గాంధీ, తెలుగు సమాఖ్య ప్రతినిధి పైడిపాటి రాందేవ్, కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కళాకారులు వేముల సూరిబాబు, రమేష్, ఎం.ఏసుబాబు, భావతరంగిణి సంస్థ అధ్యక్షుడు భవిష్య, న్యాయవాది బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో కాన్పులు చేయించండి

ఘంటసాల: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సురక్షితమైన ప్రసవాలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ అన్నారు. ఘంటసాల పీహెచ్‌సీలో దాలిపర్రు గ్రామానికి చెందిన కంచర్ల రాజేశ్వరి పండంటి ఆడబిడ్డకు శనివారం జన్మనిచ్చింది. దేవరకోట సచివాలయం ఏఎన్ఎం సునీత రాజేశ్వరికి, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి నెలలు నిండిన రాజేశ్వరిని ఘంటసాల పీహెచ్‌సీలో జాయిన్ చేస్తే ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలతో డాక్టర్ ప్రమోద్ కుమార్ పర్యవేక్షిస్తారని తెలిపారు. దీంతో రాజేశ్వరిని ఆసుపత్రిలో చేర్పించారు. రాజేశ్వరికి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సహకారంతో సుఖ ప్రసవం జరిగి ఆడబిడ్డను జన్మనిచ్చింది. పీహెచ్‌సీలో కాన్పులు చేస్తున్నామని చెప్పారు.

9న ఉగాది పురస్కారాలు

నాగాయలంక: స్థానిక సాహిత్య, సాంస్కృతిక, కళా, సేవా సంస్థ అభ్యుదయ వేదిక 27వ వార్షిక ఉగాది పురస్కారాల కార్యక్రమం 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు తలశిల నాగేశ్వరరావు, కార్యదర్శి వర్రె రాంబాబు శనివారం తెలిపారు. సినీ, టీవీ నటుడు జబర్దస్త్ అప్పారావు, ప్రముఖులు హాజరవుతారు.

రైతులకు అండగా జగనన్న ప్రభుత్వం

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



మోపిదేవిలో కూరగాయల షాపులో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

మోపిదేవి: జగనన్న ప్రభుత్వం రైతులకు అండగా వెన్నంటి ఉంటుందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మోపిదేవిలో శనివారం కొద్ది సేపు కూరగాయ రైతులతో ముచ్చటించారు. పలురకాల కూరగాయల పంటలు, వాటి దిగుబడులు, మార్కెట్ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు మేలు జరగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని అప్పుడే రైతులంతా సంతోషంగా ఉంటారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో తాగు, సాగునీరు లేక పంటలు పండేవికాదని, అప్పుల బాధలు తట్టుకోలేక ఎక్కడ చూసినా ఆత్మహత్యలు జరిగేవన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా తనకు, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల బీసీ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు, జిల్లా క్యాదర్శి మోర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధ్యం

ఘంటసాల: దళితులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే కేవలం విద్యద్వారానే సాధ్యమని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి కొడాలి భక్తపాల్ అన్నారు. ఘంటసాల పెద్దగూడెంలో జైజీవన్ యూత్ ఆధ్వర్యంలో నవోదయలో సీటు సాధిచిన ఘంటసాల క్రిస్టియన్‌పేటకు చెందిన కొడాలి నరేష్-భానుశ్రీల కుమారుడు కొడాలి ఏకాంక్షిత్‌ను, ఘంటసాల మండలం తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన రాచూరి సతీష్-సుజాత దంపతుల కుమార్తె రాచూరి మనస్వినిలను జై జీవన్ యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ ఎస్సీ ఏరియాలో విరభూసిన విద్యాకుసుమాలైన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఏకాంక్షిత్, మనస్వీలను జై జీవన్ యూత్ తరుపున మెమెంటోలు అందించగా భక్తపాల్ నగదు అందించారు. పాల సోమేశ్వరరావు, దిరిశం పిచ్చేశ్వరరావు, కొడాలి పోతురాజు, దిరిశం మహాలక్ష్మణుడు, సీతయ్య, బాలకోటయ్య, కొడాలి గంగాధరరావు, అమ్మనాన్న ట్రస్టు డైరెక్టర్ కొడాలి భక్త విజయం, మట్టా బాలకృష్ణ, జై జీవన్ యూత్ సభ్యులు దిరిశం విజయరాజు, కావూరి జయరాజు, మట్టా రామకృష్ణ, కొల్లూరి ఆదిశేషు, దిరిశం రవిబాబు, నడకుదురు రాజీవ్ గాంధీ, దిరిశం శ్రీనివాసరావు, నందేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



అవనిగడ్డలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సింహాద్రి



50వ డివిజన్‌లో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో పేర్ని కిట్టు, సింహాద్రి రామ్‌చరణ్

అవనిగడ్డ: కోడూరు మండలం నక్కవానిదారికి చెందిన 8 కుటుంబాలు జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నక్కవానిదారికి చెందిన జరుగు వెంకటేశ్వరరావు, శ్రీరామమూర్తి, సాంబయ్య, శ్రీనివాసరావు, సురేష్, చినవెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రంగారావు కుటుంబాలు ఎమ్మెల్యే సింహాద్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పాలన అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తున్నట్టు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, కోడూరు జెడ్పీటీసీ యాదవరెడ్డి సత్యనారాయణ, కోడూరు మండల పార్టీ కన్వీనర్ పరిశె మాధవరావు, పార్టీ నాయకులు ముద్దినేని చంద్రరావు, నాయకులు పాల్గొన్నారు.

మచిలీపట్నంటౌన్: టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం నియోజకవర్గ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 50వ డివిజన్‌లో శనివారం రాత్రి టీడీపీకి చెందిన 70 ఎస్టీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరందరికీ పేర్ని కిట్టు కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ బందరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు కుమారుడు రామ్‌చరణ్, 50వ డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకుడు మరీదు నాగరాజు, కేశన నాని, కార్పొరేటర్లు జోగి చిరంజీవి, పల్లి శేఖర్, కో ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, మాజీ కౌన్సిలర్ చిటికిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నియామకం

మోపిదేవి: మండలానికి వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాలను కేంద్రం కార్యాలయం ప్రకటించింది. వైఎస్సార్ సీపీ మోపిదేవి మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజులపాటి నాగేశ్వరావును నియమించారు. పంచాయతీరాజ్ విభాగం కమిటీ అధ్యక్షుడిగా రెడ్రౌతు రామ ప్రసాదరావు, రైతు విభాగం కమిటీ అధ్యక్షుడిగా కేసగాని రాంబాబు, విద్యార్థి విభాగం కమిటీ అధ్యక్షుడిగా బొర్రా లోకేష్, వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షుడిగా కామిశెట్టి వెంకట సురేష్, యూత్ విభాగం కమిటీ అధ్యక్షుడిగా బచ్చు దిలీప్, వైఎస్సార్ సేవాదల్ కమిటీ అధ్యక్షుడిగా బండారు శ్రీనివాసరావు(సూరిబాబు)ను నియమించారు. మొత్తం ఏడు సంఘాలకు కమిటీలను ఏర్పాటు చేయగా ఒక్కొక్క సంఘానికి 23 మంది చొప్పున కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, కృష్ణా, గుంటూరు జిల్లా రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘంటసాల: మండల వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల కమిటీలను శనివారం పార్టీ కార్యాలయం విడుదల చేసింది. వైఎస్సార్ సీపీ ఘంటసాల మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా డొక్కు అర్జునరావును నియమించగా, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొలుసు ఝాన్సీలక్ష్మి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ జాకీర్ హుస్సేన్, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడిగా పాటికొండ్ల లక్ష్మి నరేష్, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా గోనెపాటి పిచ్చేశ్వరరావు, రైతు విభాగం అధ్యక్షుడిగా మూల్పూరి వెంకయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కుంపటి శరత్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కట్టా వాసుబాబు, స్టూడెంట్ వింగ్ కమిటీ అధ్యక్షుడిగా వీరంకి శ్రావణ్‌కుమార్, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా సబ్బినేని శ్రీనివాస్, చేనేత విభాగం అధ్యక్షుడిగా తిరందాసు భావనారుషి, యూత్ వింగ్ కమిటీ అధ్యక్షుడిగా అంగడాల నాగరాజు, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడిగా దిరిశం పిచ్చేశ్వరరావు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా తుమ్మలచర్ల లోకేశ్వరరావుని నియమించారు. మొత్తం 14 సంఘాలకు కమిటీలను ఏర్పాటు చేయగా ఒక్కో సంఘానికి 23 మంది సభ్యులను నియమించారు.

నాగాయలంక: మండలంలో వైఎస్సార్‌సీపీ వివిధ అనుబంధ కమిటీల వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా చెన్ను రంగారావు, మహిళా విభాగం కమిటీ అధ్యక్షురాలిగా పుట్టి స్వరూపరాణి(పేర్లవానిలంక), మండల పార్టీ పబ్లిసిటీ వింగ్ కమిటీ అధ్యక్షుడిగా గుంటూరు సురేష్ (గణపేశ్వరం), రైతు విభాగం కమిటీ అధ్యక్షుడిగా భీమా బాబూరావు(తిప్పాలెం), మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తానంకి వేణు (అంబేడ్కర్‌నగర్), పార్టీ వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షుడిగా చిట్టా బాలపాపారావు (నాగాయలంక), యూత్ వింగ్ అధ్యక్షుడిగా రేమాల నాగరాజు (రేమాలవారిపాలెం), వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కమిటి అధ్యక్షుడిగా పిచుక రామకృష్ణలను నియమించారు. మండలంలో మొత్తం ఎనిమిది కమిటీలను నియమించగా ఒక్కో కమిటి కార్యవర్గంలో 23 మంది ఉన్నారు.

ఆశీలు వేలం పాటలు

కృష్ణాజిల్లా, మోపిదేవి మండలము, మోపిదేవి గ్రామ పంచాయితీలో గల రోజువారీ ఆశీలు వేలంపాటలు ది. 8-4-2024న సోమవారం ఉదయం 11 గం॥లకు **మోపిదేవి గ్రామ పంచాయితీ** నందు ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది. ధరావత్తుగా **రూ. 1,00,000/-**లు చెల్లించి పాల్గొనగలరు. ఆసక్తిగలవారు మరిన్ని వివరాల కోసం **పంచాయితీ కార్యదర్శి గారిని** (సెల్ : 99892 57997) స్వయంగా గానీ, ఫోన్ ద్వారా గాని సంప్రదించగలరు.
ఇట్లు, **పంచాయితీ కార్యదర్శి**, మోపిదేవి గ్రామ పంచాయితీ, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా.